## జిల్లా వార్తలు

# విద్యార్థులకు సర్వ 'శిక్ష'

హైస్కూల్ విద్యార్థుల విజ్ఞాన సముపార్జన కోసం సర్వశిక్షా అభియాన్ పథకంలో భాగంగా 'థామ్సన్' కంపెనీ కలర్ టివిలు పంపిణీ చేశారు. ప్రతిరోజు ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు విద్యార్థులు టెలిస్కూల్ కార్యక్రమం ఈ టివిల ద్వారా చూడాలి. జిల్లాలోని పలు స్కూళ్లలో ఈ కార్యక్రమం విద్యార్థులకు చూపడం లేదు.

### బొమ్మ కనపడని టివిలు

ప్రభుత్వం విద్యార్థుల విజ్ఞానం పెంచే దిశగా ఏర్పాటు చేసిన ఈ పథకం వినియోగం లేక నీరుగారి పోయింది.

### దెబ్బతిన్న హైవే

సంగం బస్టాండు సెంటర్‌లో ముంబాయి జాతీయ రహదారి బాగా దెబ్బతినింది. రెండేళ్ల క్రితం వేసిన రోడ్డు తారు లేయరు పూర్తిగా లేచిపోయింది. మెటల్ రోడ్డంతా గుంటలు పడి అధ్వాన్నంగా వుంది. జన సంచారం అధికంగా

తొరవ 8వ పేజీలో



బుచ్చి మండలాధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏటూరి శివరామకృష్ణారెడ్డి.

# కొట్టుకున్న కోర్టు సిబ్బంది

గూడూరు మెజిస్ట్రేట్ కోర్టులో పనిచేసే సిబ్బంది అందరి సమక్షంలో కోర్టులో ముష్టిఘాతాలకు దిగిన సంఘటన జిల్లా జడ్జి వరకు వెళ్లింది. గొడవపడి కొట్టుకున్న ఇద్దరు గుమస్తాలు ఒకరి మీద ఒకరు గూడూరు మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ విషయంగా స్థానిక మెజిస్ట్రేట్ ఈ ఇద్దరి మీద జిల్లా జడ్జికి ఫిర్యాదు చేశారు. ఇద్దరు ఎందుకు గొడవపడి

### జిల్లా జడ్జికి నివేదిక

కొట్టుకోవాల్సి వచ్చిందన్న విషయం ఫిర్యాదులో తెలుపకుండా గోప్యంగా వుంచారు. గొడవకు అసలు కారణం ఇటీవల కోర్టు సిబ్బంది దసరా మామూళ్లు దండి వాటాలు పంచుకోవడంలో ఒక వంద రూపాయలు ఒకరు ఎక్కువగా తీసుకోవడమేనట. జిల్లా జడ్జి ఈ విషయంగా విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఇద్దరు గుమస్తాలు గత కొన్నేళ్లు బదిలీలు లేకుండా గూడూరు కోర్టులోనే కొనసాగుతున్నారు. దీనివల్లే భయం, భక్తి లేక గొడవలకు దిగుతున్నారు.

# ఇనుము దొంగలు - కోటికి పడగలు

కావలి పట్టణంలో పాత ఇనుప వస్తువులు కొనే వ్యాపారులు దొంగతనాలను ప్రోత్సహిస్తూ, దొంగ వ్యాపారాలు చేయడంలో ఆరితేరిపోయారు. పట్టణంలో 15 వరకు పాత ఇనుము కొనే దుకాణాలున్నాయి. ఏ ఒక్కరు నియమ నిబంధనల ప్రకారం వ్యాపారం చేయడం లేదు. ప్రభుత్వ సంస్థలకు సంబంధించి దొంగతనం చేసిన ఇనుప వస్తువులను కొనుగోలు చేయరాదు. అయితే ఇటువంటి దొంగ వస్తువులు అమ్మడానికి వచ్చినా పోలీసులు పట్టించుకోవడం లేదు. దీంతో వ్యాపారులు దొంగ వస్తువులు కొనడమే ధ్యేయంగా పెట్టుకొన్నారు. బిట్రగుంట రైల్వే యార్డులోని లక్షలాది రూపాయలు విలువ చేసే రైల్వే స్లీపర్స్ వంటి ఇనుప వస్తువులు కావలి పాత ఇనుము దుకాణాలకు చేరడం అవి ఇక్కడ నుంచి చెన్నై చేరడంతో దీనిపై రైల్వే శాఖ ఆలస్యంగా స్పందించి విచారణ చేపట్టింది. ఈ ప్రాంతంలోని విద్యుత్ తీగలు తరచూ అపహరణకు గురౌతున్నాయి. అవి పాత ఇనుప దుకాణాలలో ప్రత్యక్షమవుతున్నాయి. ప్రకాశం జిల్లాలో దొంగతనం చేసిన విద్యుత్ వైర్లను కావలి వ్యాపారులు కొన్నారన్న అభియోగంపై ఇటీవల ఒక అంగడి యజమానిని ఉలవపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రకాశం జిల్లాలో కొనే ధైర్యంలేని దొంగ వస్తువులను కూడా కావలి పాతఇనుము వ్యాపారులు కొంటుండడంతో ఇనుప దొంగలంతా ఇక్కడికి వస్తున్నారు. పోలీసులు పాత ఇనుప వ్యాపారస్తుల నుంచి నెలకు 1000 నుంచి మూడు వేల రూపాయల వరకు మామూళ్లు తీసుకుంటూ ఆ అంగళ్ల వైపు కన్నెత్తి చూడక పోవడంతో అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుంది. దొంగతనంగా సేకరించిన పాత ఇను

తొరవ 7వ పేజీలో

# సర్కారుకు జబ్బు - ప్రైవేట్ డబ్బు

కావలి ప్రభుత్వాస్పత్రిలోని డాక్టర్లు పేదలకు వైద్య సేవలు చేయడం మరచి స్వంత క్లినిక్‌లకు పెద్దాస్పత్రిని వ్యాపార వేదికగా మార్చుకొన్నారు. కావలి ప్రభుత్వాస్పత్రిలో 18 మంది డాక్టర్లు, 50 మంది నర్సులతో పాటు మొత్తం 100 మందికి పైగా సిబ్బందితో, 100 పడకల ఏరియా ఆస్పత్రిగా అభివృద్ధి చేశారు. కాని ఇక్కడ వైద్య సేవలు మాత్రం అభివృద్ధి చెందక పోగా డాక్టర్ల స్వంత క్లినిక్‌లు మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. నిబంధనల ప్రకారం ప్రభుత్వాస్పత్రిలో పనిచేసే డాక్టర్లు ప్రైవేటు వైద్యశాలలు నిర్వహించరాదని ప్రభుత్వం నిషేధించినా పట్టించుకొనేవారు లేరు. ప్రశ్నించే పై అధికారి ఒక్కడూ కానరావడం లేదు. దీంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ పనిచేసే డాక్టరమ్మ, సాయిసాగర్ పేరుతో ప్రైవేటు క్లినిక్ పెట్టి డబ్బు

తొరవ 8వ పేజీలో

# కుంకాళమ్మ కేసులో కోడూరు

మాజీమంత్రి చంద్రమోహన్‌రెడ్డి రాజకీయ కొలువు కూటంలో అతిరథుడుగా చలామణి అయిన కోడూరు కమలాకరరెడ్డి లేబూరు కుంకాళమ్మ ఆలయ భూముల స్వాధీనం వ్యవహారంలో అనవసరంగా తలదూర్చి పోలీసు కేసులో ఇరుక్కున్నాడు. గతంలో జిల్లాలో పోలీసు యంత్రాంగాన్ని పిల్లికూనలు చేసి ఆటలాడుకున్న వ్యక్తి కమలాకరరెడ్డి. సోమిరెడ్డికి తెలిసి కొన్ని, తెలియక కొన్ని పోలీసు మధ్యస్థాలు చేసిన కారణంగా సర్వేపల్లి నియోజక వర్గంలో పార్టీకి గండి పడిందంటారు. అసలు విషయానికొస్తే లేబూరు గ్రామంలో కుంకాళమ్మకు 10ఎకరాల 16సెంట్ల మాగాణి భూమిని ఈ గ్రామానికి చెందిన పట్టవల్లి శ్రీనివాసులు మక్తాకు అనుభవిస్తున్నాడు. 12సంవత్సరాలుగా చెల్లించాల్సిన 44 పుట్ల ధాన్యం చెల్లించకుండా శఠగోపం పెట్టాడు. దీంతో అధికారులు

తొరవ 11వ పేజీలో




# కృతజ్ఞతాభివందనములు



శుక్రవారం జరిగిన బుచ్చిరెడ్డిపాళెం మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికలలో
నన్ను అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్పీటీసిలకు, నా ఎన్నికకు సహకరించిన
అల్లూరు శాసనసభ్యులు **శ్రీ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి** గార్కి,
కాంగ్రెస్ కార్యకర్తలకు, అనుబంధ సంస్థల నాయకులకు, ప్రజలందరికి
పేరుపేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, బుచ్చిరెడ్డిపాళెం మండలాన్ని అన్ని
రంగాలలో అభివృద్ధి పథంలో నడపడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

**ఏటూరి శివరామకృష్ణారెడ్డి**, మండలపరిషత్ అధ్యక్షులు, బుచ్చిరెడ్డిపాళెం



# ఉత్తమ విలువలు-ఉత్తమ సేవలు అత్యున్నత సంప్రదాయాలకు మారు పేరు

## మన శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు

పదవులకోసం పదరానిపాట్లు పడుతున్న సమకాలీన రాజకీయాలలో ఉన్నతప్రమాణాలను, ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పాలన్న ఉజ్వలసంకల్పంతో నేడు దేశంముందున్న పలుసవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మీరు ఆదర్శంగా భావించి, ఆరాధించే శ్రీఅద్వానీగారే సరైన వ్యక్తియని భావించి, అధ్యక్షపదవిని త్యజించి రాజకీయాలలో ఒక కొత్తఒరవడికి శ్రీకారం చుట్టి, పార్టీనాయకులకు, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారు.

పదవులకోసం మీరెన్నడు ప్రాకులాడలేదు, పదవులే మీవెన్నంటివచ్చాయి. విద్యార్థి దశలో నాయకత్వలక్షణాలను పుణికిపుచ్చుకొని చిచ్చరపిడుగులా చిరుప్రాయంలోనే విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించారు. యువనాయకుడుగా యువతరంగమై ఉవ్వెత్తున ఎగసి, పిన్నవయసులోనే అసెంబ్లీలో ప్రవేశించి "అసెంబ్లీ టైగర్" గా ప్రసిద్ధిగాంచి రాష్ట్రమంతటా ప్రజావాణి వినిపించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, అధ్యక్షులుగా ఆంధ్రదేశమంతా విస్తృతంగా పర్యటించి గ్రామగ్రామాన పార్టీని విస్తరింపచేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా హస్తినలో అడుగుపెట్టి, వక్తగా, ప్రవక్తగా మీవాక్పటిమతో ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొట్టి మీకు మీరే సాటి అనిపించుకొని, జాతీయరాజకీయాలపై చెరగని ముద్రవేశారు. కేంద్రమంత్రిగా, గ్రామీణాభివృద్ధికే నూతన భాష్యం చెప్పి గ్రామీణ ప్రజల పసిడిస్వప్నాలను సాకారం చేయాలని అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టి సమర్థుడైన మంత్రిగా దేశ ప్రజల మన్ననలు అందుకున్నారు.

పార్టీని పటిష్ట పరచడంకోసం కేంద్రమంత్రిత్వాన్ని త్యజించి, అతిచిన్నవయస్సులోనే అధికారపార్టీకి అఖిలభారత అధ్యక్షులుగా ఎదిగి, **శ్రీ అటల్‌జీ, శ్రీ అద్వానిజీల** ఆశీస్సులతో, సహచరుల సహకారంతో అహర్నిశలు కృషిచేసి, కార్యకర్తలలో నూతనోత్తేజాన్ని నింపి అగ్రనాయకులు అటల్‌జీ, అద్వానిజీల సరసనచేరి నాయకత్రయంలో ఒకరయ్యారు. గుజరాత్, గోవా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాలలో పార్టీని విజయపథాన నడిపించి, ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో పార్టీ ఉత్థానానికి కృషిచేశారు.

ఎన్.డి.ఎ. హయాంలో మీచొరవతో **శ్రీ అటల్‌జీ, శ్రీ అద్వానిజీలతో** కలసి అధ్యక్షులుగా అనేక అభివృద్ధి, సంక్షేమపథకాల రూపకల్పనకు మీరు చేసిన కృషి మా అందరికి గర్వకారణం. దేశరాజకీయ అభివృద్ధి పనులతో సతమతమవుతున్నప్పటికీ, సొంత రాష్ట్రాన్ని మరువక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మీరు అందించిన సేవలు చిరస్మరణీయం. పుట్టిన గడ్డను గుర్తుంచుకొని మన జిల్లా సమగ్రాభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించి, కేంద్రప్రభుత్వాన్నే నెల్లూరుకు తీసుకువచ్చినట్లుగా మంత్రుల పర్యటనలు ఏర్పాటుచేసి జిల్లా స్వరూపాన్నే మార్చే ప్రయత్నంలో జన్మభూమి ఋణం తీర్చుకున్నారు. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. నెల్లూరు ప్రజానీకం కలకాలం గుర్తుంచుకుంటుంది. భావితరాలకు గర్వకారణమవుతుంది.

పార్టీలకతీతంగా అందరూ అభిమానించే నేతగా, మీకంటూ ఒకప్రత్యేకతను ఏర్పరచుకున్నారు. స్వయంకృషితో, నిత్యపోరాటపటిమతో, సిద్ధాంత నిబద్ధతతో, ఉన్నతఆశయాలకు లోబడి ఆటుపోట్లు ఎదురైనా పార్టీలు మార్చక, పదవులకోసం రాజకీయాలు నడపక, అంచెలంచెలుగా ఎదిగి అధికారపార్టీకి అధ్యక్షులై హస్తినలో నెల్లూరుకు గుర్తింపు తీసుకువచ్చారు.

గత ఎన్నికలలో పార్టీ పరాజయానికి నైతిక బాధ్యత నాదేనని బహిరంగంగా ప్రకటించి, వ్యక్తిగత కారణాలను చూపించి, నాకన్నా అద్వానీగారే సమర్థుడైన నాయకుడు అని ఆయన పేరును ప్రతిపాదించినపుడు పార్టీ జాతీయకౌన్సిల్ సమావేశాలలో మీరు నిత్యకృషీవలుడని, స్ఫూర్తిప్రదాతయని స్వయంగా శ్రీఅటల్‌జీ, అద్వానిజీలు కితాబిచ్చి పార్టీ ఉత్థానానికి మీరు చేసిన కృషిని గుర్తుచేస్తూ ప్రశంసలు కురిపించడం ఆనందదాయకం.

ప్రజాసేవ చేయడానికి పదవే ఉండనవసరం లేదని నాడు కేంద్రమంత్రిపదవిని-నేడు అధ్యక్షపదవిని పరిత్యజించి మీరు సృష్టించిన ఈ నూతన ఒరవడి అందరికి స్ఫూర్తిదాయకం కాగలదు. మీ ఈ "నిర్ణయం" మమ్మల్ని అందరిని నిరాశకు గురిచేసినా నిలువెత్తు మీ వ్యక్తిత్వం, మీ నిస్వార్థగుణం, ఆదర్శప్రాయమైన మీజీవితం మీమిత్రులుగా, అభిమానులుగా, నెల్లూరు జిల్లావాసులుగా మా అందరికి గర్వకారణం. పత్రికలలో పేర్కొన్న విధంగా మీ రాజకీయ ప్రగతికి ఇది తాత్కాలిక విరామం మాత్రమే కావాలని మా అందరి ఆకాంక్ష.......

మీరు నెల్లూరు విచ్చేస్తున్న సందర్భంగా మీకిదే మా స్వాగతం
సదా మీవెంటే మేముంటామని.....

**మిత్రులు, అభిమానులు, బి.జె.పి. కార్యకర్తలు - నెల్లూరు**